


అంతా అలాగే ఉంది ఏమంత మారగలదు గనుక ఎత్తయినరోడ్డు. దానిముందట ఒక ద్వారం. దానికో గేటు దాన్నెత్తి ఓ బోర్డు, "ప్రవేశం" అని అక్షరాలు అటుకొనని జర్రున జారే బాట, దాని కొసన మరో గేటు ఇంకో బోర్డు దాన్నెత్తిన నిష్క్రమణం అని అక్షరాలు. అవి విశ్వ విద్యాలయం లోకి వెళ్ళేందికీ, వచ్చేందికీ మార్గాలు.

ఈ రెండు అవధులను అధిగమించితే గల మార్పు యేమిటి?

గ్రామఫోను రికార్డు యెన్నిమార్లు వేస్తే మాత్రం కొత్తపాట పాడుతుంది? ...విశ్వవిద్యాలయం ప్రాంగణంలో అడుగుపెడుతూవున్న మంజుల మొహమ్మీద,

మామూలు ప్రకారం బంగాళాఖాతంలో ఉదయించి బారెడు పొద్దెక్కిన లేత సూర్యుని కిరణాలు వెచ్చగా హాయిగా తాకుతున్నాయి.

ఆపిల్ల కదేమో గర్వంగావుంది. ఎదనంతా అదోకరకం పులకింతా. అదో అనుభూతి.

రెండో ప్రక్కని ఎవరో ఏదో తీసుకున్నట్లు వెలితి కూడావుంది. ఇప్పుడు యూనివర్సిటీకి తనకీ అదివరకటి ఆత్మీయత లేదు. వెనుకటి సమ్బంధం విశ్వవిద్యాలయంతో ఆపిల్ల కిప్పుడు లేదు

అందుకనా? ఏమోగాని ఆపిల్ల అడుగులు బరువుగా పడుతున్నాయి

ఒకప్పుడు ఆనర్సు చదువుకుని వెళ్లిన మంజుల యిప్పుడు ఆవరణలో ప్రవేశిస్తున్నది శైలేంద్ర కోసరం

శైలేంద్ర తలంపు రాగానే ఆపిల్ల ఎదసేదో తొట్రుపాటు కలిగింది "ఉహూఁ కాదు! ఆయన ఒక్కడేనా అక్కడ వుంట? నా స్నేహితులు మా పార్వతి; మా భారతి .గిరిజ జలజ . ఎందరో వున్నారు ఇప్పుడు గిరిజ రెండు కాళ్ళు మానేసి వుంటుంది మాష్టారమ్మ అయిందికదూ .... బహుశా మాలతి లాపుతీసిందో లేదో...." ఈ తలంపులతోపాటే తను అనుకున్న మిత్రబృందం అంటే తనతో చదువుకున్న తతిమ్మా ఆడజనం అంతా అక్కడే విశ్వవిద్యాలయంలో వుండిపోయారేనన్నది కూడా ఆపిల్ల మనసులో కదిలింది

"బహుశా . బిక్కుబిక్కున యీ ప్రాంగణంలో అడుగుపెడుతూవున్న రోజునే కొందర్ని యూనివర్సిటీ తన నాలుగుగోడల మధ్యను బంధించుకొనే నిర్ణయం చేసుకుంటుందేమో" ననుకున్నది మంజుల

పార్వతికి ఇంటర్ మీడియట్‌లో యూనివర్సిటీ ఫస్టు వచ్చింది అందుకనే బోటనీ ఆనర్సులో ప్రథమ తాంబూలం లభించింది కూడా. కాని అదే కాలేజీనుంచి వచ్చిన, గిరిజా, సులోచనా యిద్దరూ యీ పార్వతి అంటేనే మూతి విరిచేవారు

"దీని మొహం." అంటూ సులోచన పార్వతిని ఈసడించటం మంజులకు ఇప్పటికీ జ్ఞాపకం వుంది "యిదంతా భట్టీయం దానికు మా కమల వుండేది అదీ తెలివితేటలు కల పిల్ల అంటే.. జీనియస్సు. కాని కర్మ దానికి అదృష్టం లేదు... వుంటే యీ పార్వతిలాంటివాళ్ళు...." అలా సాగిపోయేది గిరిజ ధోరణి

తమాషా ఏమిటి అంటే సదరు కమలకు క్లాసు రాలేదుట. కాంచన మూడవలేదు ఆపిల్లను. ఎక్కడా సీటురాక. .పెళ్లిచేసేసుకుని అత్తారింటికి వెళిపోయిందట

అదృష్టవంతురాలు అనుకుంది ఏమిటో అదృష్టం? ఆవిషయం తర్కించుకోడం మానేసింది మళ్లీ పచ్చని ఆవరణ, ఎత్తయిన భవనాలు మనోహరమైన ప్రకృతిని చూస్తే మంజుల కేమోగా వుంది....నిజానికి తను మాత్రం ఎన్నికలలు గనలేదు సువ్వు రికార్డులు బద్దలు కొడతావ్....." అని ఎంద రనలేదు. కాని ఆఖరికి ఒక్క మార్కుతో బయటపడి ఫస్టుక్లాసు అనిపించుకుంది కదా?

అప్పటి కప్పుడే మంజుల ఫెకల్టీ క్లబ్ దాటేసింది. అమ్మాయిల విశ్రాంతిభవనం; షష్ఠిపూర్తి భవనం వచ్చింది. లోపలికి వెళ్ళనా అనిపించింది. తన చేతిలో పుస్తకాలు లేవు. మూడు సంవత్సరాలు నిత్యమూ పుస్తకాలు ఎదనదుముకుని అందులోకి వెళ్లేది. నవ్వొచ్చింది.

గిరిజ ఆరోజుల్లో పుస్తకాలు ఐదోక్లాసు కుర్రాడిలా వంకనో; చేతో ప్రక్కని పెట్టుకుకొనో తెచ్చుకునేది తతిమ్మా అందరూ గండెల నదుము పసిపాపాయి నెత్తుకున్నట్లు వచ్చేవారు. "ఏమే" అని గిరిజ నడిగితే

"నా కెందుకోయ్? అప్రాక్టీసు.... నాకు పెళ్ళి అంటే పడదు" అనేది అందుకే యివాళ మంజులకి నవ్వొచ్చింది

మరో అందుకుకూడా మంజుల నవ్వుకుంది. నిన్నటి తను? యివాళ అప్పుడే లెక్చరర్....వుద్యోగం చేస్తున్నది!! ..

మంజులకూడా యూనివర్సిటీలో వుండే రిసెర్చి చెయ్యాలనుకుంది కాని ..అదృష్టం....?

"ఛీ! యిదేంటమ్మా! పరీక్షల్లో యింత ఎత్తైన విజయం దక్కించుకుంటే అదృష్టం అనడం" తన అంతరాత్మను తనే వారించుకోబోయింది ఇదేం విపరీతం? తెలివి అనాలి? జ్ఞానం అనాలి. ఫస్టుమకి అదృష్టం ఎందుకూ?

"లోకం ఒకరకంగా తెలివైనవాళ్ళూ అంటే విశ్వవిద్యాలయం మరోరకంగా మరో కొలబద్దతో కొలవడ మేమిటి?

శైలేంద్ర సంగతి కనులముందు తిరిగింది మంజులకి ఓహో! చాలా చురుకైనవాడని చెప్పుకునేవారు మాంఛి తెలివైనవాడని అంతా అనేవారు కాని ఆనర్సుతో బ్రతికి బయటపడడానికి చచ్చినంత పనయ్యిందిట ఆమాట శైలేంద్ర ఒప్పుకుని . విచారిస్తాడు కూడాను. సెకండుక్లాసు బ్రహ్మాండమైం దతనికి!

మరైతే ఈ పరీక్ష లెందుకో? ఎందుకేమిటి? ప్యాసవడానికి.....ప్యాసవ్వాలి. అసలు అది చాలదు...రికమండేష న్నుండాలి అదీ అయితే యిక అదృష్టం. ..యిదేదో విపరీతమే. .. కథ అన్ని వేపులా తిరిగి అదృష్టం దగ్గర ఆగుతున్నదే? దారి తప్పిపోయిన పాపాయికి యిల్లు దొరకదు... తనకీ తను అనుమానాలకీ జవాబులు సులువుగా దొరకవ్... అనుకుంది మంజుల

ఏది ఏమైనా రైలుపట్టాల్లాగ చదువూ తెలివీ సమాంతరంగానేనా పోయి వాటిమీద సాఫీగా సాగే రైలుబళ్లలాగేనా బ్రతుకులు తెల్లారుతున్నాయా అంటే తెల్లారితే చాలు అందుకు భిన్నంగా కావల్సినన్ని ఉదాహరణలు .. మంజుల ఆలోచనా తరంగాలకు సారథి కదులుతూ ఫిజిక్సు లాబొరేటరీ అడ్డం వొచ్చేసింది

"సరే! పైకెడతాను శైలేంద్ర దగ్గరికేగా వస్తున్నది" తనకు సిగ్గు వచ్చినందుకు కొంచెం ఆశ్చర్యపడింది మంజుల.

మెట్లెక్కుతున్నది ఒక్కటొక్కటే ఏదో సంకోచంతో ... ఉదయం తాను వస్తున్నప్పుడు మహారాణీపేటలో కలెక్టరాఫీసు బురుజుమీద నిత్య అలా ఉన్న త్రివర్ణపతాకం గుర్తుకొచ్చింది.

తన చిన్నప్పుడు ... ఒకప్పుడు [illegible] మెడిసిన్ చదువుకున్న రోజుల్లో తనకు కబుర్లు చెప్పి ఆడించేది. ఆమె అదే కలెక్టరాఫీసు బురుజు మీద యూనియన్ జాక్ రెపరెపలాడగా చూసిందిట. ఆమె విదేశాలు వెళ్ళొచ్చిందికూడాను.

ఇతే ఆ స్థానే యిప్పుడు జాతీయపతాకం ఎగురుతున్నది. పయాఁ మైకలు వచ్చేయి. వాటి మీద సింహం బొమ్మలు ఒకటే కాదు, మూడు ఉన్నాయి రాజా లేడు. మంత్రులు ఉన్నారు ... విధానాలు ... విధాలు కొత్తవి వస్తూనే ఉన్నాయి. మరి యీ విద్యావిధానం ఎందుకు మారదు. దీనికేనా మార్పు అక్కర్లేనిది ?

స్వాతంత్ర్యం .... జాతీయతా యీ రెండూ అంటరానిదా యీ సరస్వతి పీఠం ?

బలవంతంగా ఆలోచనలను ఆపుకుంది ఎందుకొచ్చిన గొడవ పోనిద్దూ అనుకుంది—శైలేంద్ర (ప్రాక్టికల్స్) హాలులో ఉంటాడు రావే వచ్చింది ప్రయోగశాల .... ఆ పిల్లకు మనసు ఉద్వేలమైంది.

ఏమిటో కొత్తగా ఉన్నట్లు ఉంది.

లోపల శైలేంద్ర కుర్చీలో కూచున్నాడు. ఎవరు నుంచి కూడా తను శైలేంద్రను గుర్తుపట్టగలదు. అచ్చం డిమాన్స్ట్రేటర్ లాగే ఉన్నాడు. కుర్చీలో కూర్చొని ఆ లెండెన్సు పుస్తకం ముందేసుకుని ....

డిమాన్స్ట్రేటరేగా మరి !

అతని చుట్టూ విద్యార్థులు; నలుగురైదుగురు విద్యార్థినులు మూగి ఉన్నారు.

ఒకప్పుడు .... ఒకప్పు డేమిటే ? ఇంకా నిరుడేకదూ .... అంటే ఏడాది తిరగలేదు. శైలేంద్రకూడా అదే బల్లదగ్గర దొంగ భయం .... వినయం నటిస్తూ నిలుచున్నాడు తనూ అంతే. ఆశ్చర్యంపోయింది మంజుల. అన్ని పాఠాలు చెప్పేవాడికీ వినేవాళ్ళకీ భేదా?

అక్కడే నిలబడిపోయింది. క్షణంసేపే అయినా ఆ పిల్లకి వెనుకటి సంఘటన ఒకటి మనోఫలకం మీద మెరిసింది.

ఒకసారి శైలేంద్ర రికార్డు పుస్తకం ముందు వాళ్ళ డిమాన్స్ట్రేటర్ తప్పు పట్టుకుని, గద్దించి అడిగాడు. శైలేంద్ర కాలరు సులువుకుంటూ, నసగడం .... తను చూసింది. చూసి ఊరుకుందా ? కొంగుచాటున నవ్వుకుంది. ఏనాటి పాఠమైతే చెప్పినట్లు .... తను నవ్వినందుకు అంతే శైలేంద్ర మూణ్రోజులు మాటలు మానేశాడు కూడాను.

బహుశా ఇప్పుడు కూడా మరో శైలేంద్ర అలాగే నీళ్లు నములుతూ నిలబడిపోతే మరో మంజుల నవ్వేసి ఉంటుంది ?

విద్యార్థినులకేసి వెళ్ళి గప్‌చిప్‌గా నుంచుంది మంజుల. వాళ్ళల్లో ఒక్కర్తిగానే కలిసిపోయింది కూడా. "కాదు" తను 'విద్యార్థిని' అన్న మాట తనకు తప్ప [illegible]వరికీ తెలియదేమోకూడా. ఆపిల్ల కెందుకనో ఉచ్ఛ్వాస నిశ్వాసాల వడి ఎక్కువై, యిదివరకైతే ఎద నదుముకుందికి పుస్తకం ఉండేది. ఇప్పు డది లేదు '

—[illegible] పేజీ చూడండి

# పాతకథ

8–వ పేజీ తరువాయి

వినుక్కుంటున్నాడు శైలేంద్ర!

అదికూడా ఒక అమ్మాయి రికార్డులోకి చూసి వినుక్కుంటున్నట్లుంది!

అమ్మాయి రొమ్ముకు అబ్జర్వేషను నోట్ పుస్తకం అదుముకుని నించున్నది. పెదాలు ముడి వేసుకుంది గాని, కొంత ధీమా ఉంది మొహాన.

శైలేంద్ర నుదురు చిట్లించి.

"ఏమిటండీ? .... ఈ ఎక్స్‌పెరిమెంటూ? ఈ రిజల్టులో మీకు మూడు .... మైగుడ్నెస్! ఒకే సారి .... మూడు డెసిమల్ స్థానాలొస్తాయా? అసలూ యిదెంత క్రూడ్ ఎక్స్‌పెరిమెంటో మీకు తెలుసా?" అంటున్నాడు.

ఆ అమ్మాయి నోరు తెరిచి అందంగా "తెలియదు!" అంది. అంతా నవ్వేరు. శైలేంద్రకి ఒళ్ళు మండిపోయింది.

"కాను తెలిస్తే నాట్ వాట్ నాట్! మూడు స్థానాలు అనక 4 ఎందుకు వస్తుందీ? అది సరేగాని .... రేపు మీలాటివాళ్ళు "స్పుట్నిక్" లనూ రాకెట్లమీద ఆర్బిట్‌లోకి ఎలా పంపుతారండీ .... ? .... అన్నీ యిలా నిర్లక్ష్యంగా చేస్తే నేను ఎలా సంతకం పెట్టనూ! ఈ రికార్డు పుస్తకంమీద నేను "సైను" చేయను, సారీ!" ఆపిల్లపుస్తకం నెట్టేశాడు శైలేంద్ర.

"అది కాదండీ" ఎర్రని ఆ విద్యుల్లత మొహం కందిపోయినా జవాబు మాత్రం మొండిగానే చెప్పింది. "దీనికి .... అపరేటస్ .... మన లాబొరేటరీలో లేదుటండీ!" అని. మంజుల విస్తుబోయింది. శైలేంద్ర తల ఎగరేసి "ఉహూ! మరి రిజల్టు ఎలా వచ్చింది? పాత రికార్డులోంచా?" అన్నాడు.

తలూపింది, ఆపిల్ల.

మంజుల ఆ పిల్ల వీపు గోకుదామనుకుంది. అంత నిజాయితీ కూడదని హెచ్చరిద్దా మను కుంది.

"ఓహో! మీకు ఎన్నిసార్లు చెప్పేనండీ? పాత రికార్డులోనించి రిజల్ట్సు ఎత్తి రాయొద్దు... రికార్డు చెయ్యొద్దూ అని .... యింకా గర్వంగా చెబుతున్నారే .... అసలు మీకు యీ వ్యవహారం చెప్పిం దెవరు?" డిమాన్‌స్ట్రేటర్ హోదాలోనే గట్టిగా అడిగాడు శైలేంద్ర.

"మీరే ...."

ఈమాట అన్నది ఆ పిల్లకాదు. అంత ధైర్యం ఆపిల్లకి రాలేదు. రావడం మంచిదికాదు కూడాను. ఆమాటలన్నది మంజుల.

ఉలిక్కిపడ్డాడు శైలేంద్ర.

"అరె! మంజుల? మీరా?" అంటూ సంభ్రమంగా కుర్చీ వెనక్కి తోసి లేచి నుంచున్నాడు.

"ఎక్స్యూజ్ మీ! .... మీ రికార్డులు తరవాత చూస్తాను" అన్నాడు విద్యార్థులతో. ఇందాకా సంతకం చేయను అన్న చిన్నదాని పుస్తకంలో చటుక్కున సంతకం పెట్టేశాడు. వెంటనే విద్యార్థిబృందం నవ్వుతో అది తమనెవ్వరు ఐనా కంటా తప్పించుకుంటాననే వేగంతో బయటికి నడిచేడు.

కాని మంజులకి నవ్వాగలేదు. ఎలాగో హాలు బయటికి వచ్చేవరకూ ఆపుకుంది బ్రహ్మండం మీద. "ఫక్కు" మని ఆనక కిలకిలా నవ్వేసింది.

"చాల్లే! దేనికో ...." అన్నాడు శైలేంద్ర నలుదిక్కులూ భయంగా చూస్తూ.

"ఏమో .... ఎందుకనో ...." అడిగింది మంజుల.

"పెళ్ళినాటికితే" మెల్లిగా అన్నాడు శైలేంద్ర. వెంటనే సిగ్గుపడిపోయింది మంజుల.

క్యాంటీనులోకి వెళ్ళేదాకా మరి మాటాడ లేదు మంజుల. శైలేంద్రకూడా అంతే.

"ఇంతకీ! ఆ ఎక్స్‌పెరిమెంటు మనం చేసిందే కదూ? ...." అడిగింది మంజుల.

"ఔనులే .... పోనిద్దూ!" తప్పించుకో బోయాడు శైలేంద్ర.

"ఐతే! ఆ పిల్లది ఏం తప్పు .... అది మనవాళ్ళల్లోదే ఎవరో సీనియర్ల రికార్డు అయి ఉంటుంది." మంజుల శైలేంద్రని ఒకసారి సూటిగా చూసి అడిగింది.

"తప్పు అని ఎవరు అన్నారు? అస్సలా రిజల్టు కూడా రెండేళ్ళక్రితం యూనివర్సిటీ ఫస్టు వచ్చిన జనమేజయరావుదే లాగుంది ...." తప్పు తనదే నన్నట్లు మొహం చిన్నబుచ్చుకుని ఒప్పుకున్నాడు.

మంజుల నవ్వేసింది.

"అంటే? మనం ఇక్ష్వాకులనుంచి తప్పులు చేస్తున్నాం .... రాస్తున్నాం అంటారు? అవునా?" అడిగింది.

'మరే" నన్నాడు శైలేంద్రదం, కాఫీ చప్పరించి. పాతరికార్డులు చూసి కొత్త విద్యార్థులు కాపీచేయడం .... కొత్త డిమాన్‌స్ట్రేటర్లు ఇందుకు పాత"కేకలే" వేయడం కూడా ఆనవాయితే నని ఆ రెండక్షరాలకీ అర్థం. అది మంజుల తెలుసుకుందికూడా.

"ఇంకా చెప్పండి ...." కాఫీకప్పును చేతో మూసి అడిగింది మంజుల.

"ఇంకానా .... కోర్సు అంటారు. సిలబస్సు అంటారు. అందులో ఓ పదోవంతో, పాతిక వంతో కంఠోపాఠం చేయిస్తారు .... దాంట్లో నించి, ఏవో ప్రశ్నలు అల్లి అడుగుతారు. మళ్లీ అందులోనుంచి 35 శాతం రాస్తే చాలు ముద్ర వేసేస్తారు .... సరా .... ?" కసిగా అన్నాడు శైలేంద్ర. అని మాట మార్చి "నీవు ఇవాళ వస్తావనుకోలేదు సుమా!" అన్నాడు.

అయితే మంజుల మాట మార్చలేదు.

"మీ వాక్యం పూర్తిచేయనీండి .... అలా ముప్ఫై ఐదు మార్కులు రాపోతే వాళ్ళందరికీ ఫ్యాక్టరీల్లోను, కార్యాలయాల్లోను "దేనికి మన్నాలూ", లా కీర్తిం, లా క్యామ్నులూ లభిస్తాయి—అంతేగా?"

శైలేంద్ర ఏమనగలడు?

"అంతగాక మరెంత? అసలు పరీక్షలు, కాలేజీలు యివన్నీ ఎందుకూ? ప్యాసవడానికేగా?"

"కాదు!" మంజుల గట్టిగా ఆవేశంగా అన్నది.


ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే

ఆంధ్రసచిత్రవారపత్రిక

తప్పక చదవండి!



# తరచుగా మూత్రవిసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈ వ్యాధి, తన బంధంలో చిక్కినవారిని అరోజకారోజ మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక, మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో ఈ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పొక్కు, కీళ్ళనొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యేర్పడ సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేలమంది తమ బాధలనుండి నివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్య విధానం ప్రకారం అమూల్య ఔషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహము, మూత్రంతో చక్కెర తగ్గి పలుమార్లు మూత్ర విసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలా భాగము నివారణ యగును. కొద్దిరోజులలోనే మీకు నగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యములేదు. నిరాహారముతోనుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహార పదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినవారికి ఉచితముగా పంపబడును. 50 బిళ్ళల ఖరీదు రు. 6—75 న. పై. మాత్రమే. పోస్టేజి నిమిత్తం రు. 1—6 న. పై. అదనం. (ఒకేసారి రెండు) అంతకుపైగా సీసాలను తీసికొన్నచో పోస్టేజి ఉచితం.

(SELLING AGENTS)

**Barrys Commercial Corporation**

**(A. P. W.)**

27/A, Dhurumtollah Street

CALCUTTA - 13.

కుష్టు సమస్త మహా వ్యాధులకు
బొల్లి
మొదటి నెలలో
40% నివారణ!!!
10% నివారణ!!
మా లెప్రసీన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్ మార్కాపురం కర్నూలు జిల్లా




ఆరోగ్య రక్షకమైన
కేరళ
కోల్ టార్ సబ్బు
(కార్బాలిక్)
మురికిని కడిగివేయడానికి, క్రిములను సంహరించడానికి
మీకు హామీగా, సంపూర్ణంగా ఉపయోగపడుతుంది.
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్
(కేరళ ప్రభుత్వ సంస్థ)

# పాతకథ

"పూర్వం బానిసదేశంలో ఏవో పనులు చేస్తూ పొట్టపోసుకునే యంత్రాలను, "గుమాస్తా" అనే పోతపోసే యంత్రాలయాలు యీ కాలేజీలు.... ఉద్యోగాల "కీనాడు" ఎగబడకుండా సాధ్యమైనంత మందిని నొక్కేయడానికి పనికొచ్చే కర్మాగారాలు యీ పరీక్షాగారాలు! పాత ప్రాతిపదికమీదే మన విద్యావిధానం ఏడుస్తున్నది ...." కాఫీ త్రాగుతున్నందున గట్టిగా పొలమారిపోయింది. మరి మాటాడలేకపోయింది.

"మొత్తానికి మాస్టారుగారూ? పిల్లలికి యివే నన్నమాట? తమరు చేసే హితబోధనలు?" శైలేంద్ర మంజులను అభినందిస్తున్నట్లు చూసేడు. పెదవి విరిచింది మంజుల.

"ఆఁ! మనం చెప్పేదెంత? అందులోనూ మనం నేర్చుకొన్న దెంతగనుక? మీకేం? హాయిగా యూనివర్శిటీలో ఉన్నారు. ఇక్కడ 'స్టాఫ్' అంటే విద్యార్థులకు అసలు భయం ఉండనే ఉంటుంది. కాని అక్కడ కాలేజీలో వాళ్ళు వేసే కొంటెప్రశ్నలకు గాని, నిజమైన సందేహాలకుగాని సమాధానాలు చెప్పలేక మా ప్రాణాలు పోతాయి. ఉద్యోగం వదిలి పారిపోదామా అనిపిస్తుంది. "ఆమె సిన్సియర్‌గా చెప్పినదంతా విని, సిన్సియర్‌గానే శైలేంద్ర "వాకీ! రిసెర్చి మమకారం లేకపోయినా బాగుణ్ను" అన్నాడు.

"అది సరేగాని .... మరి మీరు అసలుసంగతి మాటాడరేం?" ఆవేశం వేడితో ఆ ప్రశ్న గట్టిగా అడిగేసిందిగాని మంజుల వెంటనే సిగ్గు పడిపోయింది.

శైలేంద్రకు బాగా తెలుసు. అసలు సంగతి ఏమిటో? .... కాని ఏమనగలుగుతాడు. సమస్యను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు, ధైర్యసాహసాలు లేనివాడు ఏమంటాడు.

నిట్టూర్చాడు.

## 2

శైలేంద్ర ఓ ప్రాంతంనుంచి, మంజుల మరో ప్రాంతంనుంచీ యిద్దరూ చెరో కుటుంబం నుంచి యూనివర్శిటీకి చదువుకుందామని వచ్చారు. చాలారోజులు ఎడంగా పరిచయంలేకుండానే ఉన్నారు గాని, తర్వాత యిద్దరికీ పరిచయం ఏర్పడి అది స్నేహమై, అనుబంధమే అయింది.

శైలేంద్రకి ఒక్క తెలివైనవా డనేకాదు, మంచి 'ప్రాక్టికల్ స్కిల్' కూడా ఉందనే పేరు ఉండేది. పెద్దమాష్టార్లు సైతం అప్పుడప్పుడు ఒప్పుకునేవారు. మంజుల కాసంగతి తెలియదుగాని నలకూబరుడులాటి ఆ చిన్నవాడితో మాటాడితే ఎలా ఉంటుందోనని అనిపించేది ఒక్కోసారి. అందుకనే అతను ప్రాక్టికల్ చేసుకుంటూ ఉంటే గమనిస్తూ .... అందులోకీ దొంగతనంగా గమనిస్తూ ఉండేది. ఒకనా డా పిల్ల పరధ్యానంగా ప్రయోగం చేస్తూ విద్యుచ్ఛక్తిని కొలిచే సున్నితమైన పరికరం బాలిస్టిక్ గాల్వనో మీటర్‌ను తప్పించేసింది.

ఆ పనిమంట్ను, సుర్పిలమ్మెంది, ఖరీదైందీను: వాన్ని యథాస్థానంలోకి ఎలా తేవడమో తెలిసింది కాదు మంజులకి. మాష్టర్లు, ఎవరేనా చూస్తే "న్యూసు" సంగతి అలా ఉంచి, తలతీసినంత అవ మానంకూడాను. వితరపోయింది, దిక్కులు చూసింది.

అంతలో శైలేంద్ర వచ్చి క్షణంలో ఆ గాల్వనో మీటర్ను యథాస్థానంలోకి తెచ్చి మెరవులా వెళ్ళి పోయాడు. వెళ్ళిపోతూ "మీరు సర్క్యూట్ జయాగ్రం తప్పు వేసుకున్నారా" అన్నాడు కూడాను.

"థాంక్స్ !" ఎలాగో అంది మంజుల.

ఆటుతర్వాత మళ్ళీ చవితి చంద్రుడు వచ్చే వరకి యీ యిద్దరు యించక్కా స్నేహితులై పోయి, ఆపిల్లకి ప్రయోగాలపట్ల శ్రద్ధ పెరగడం, అతనికి ప్రాక్టికల్‌స్కిల్ తగ్గడం కూడా జరి గింది.

శైలేంద్ర నాన్నగారు రెండు చేతులా ఆర్జిం చిన లాయరు. స్థితిపరుడు. మంజుల తండ్రి అలా కాదు. జీతంరాళ్ళు తప్ప మరో రాబడి లేని వాడు. అది అలా ఉండగా అప్పట్లో పరీక్షలు కూడా దగ్గరదగ్గరగా వచ్చి వీళ్ళ ప్రేమనూ పెళ్ళినీ కాస్త ఎడంగా ఉంచి వాయిదా వేసు కున్నారు.

అంతేగాక ఆ యిద్దరూ బోలెడు కలలుగని ఊహాగానాలతో పొద్దు వెళ్ళబుచ్చారు తప్ప అసలు సమస్యను తలపోసేరుగాదు. అది యిద్దర్నీ ముఖ్యంగా మంజులను పీడిస్తున్నది యిటీవలనే.

మంజులా వాళ్ళ యింట్లో తన పెళ్ళి గురించి ఎలాంటి ప్రణాళికలు, ఉద్దేశాలు ఉంచుకున్నారో శైలేంద్రకి ఆపిల్ల చెప్పలేకపోయింది. అలాగే శైలేంద్ర కూడా ఒక్కనాడు తన తండ్రి తనమీద ఎలాంటి ఆశలు, ఆశయాలు పెట్టుకున్నాడో మంజుల దగ్గర అనలేదు. తప్పించుకు తిరుగుదా మను కున్నారు పరిస్థితుల్ని.

పరీక్షలై మంజుల గుంటూరు కాలేజీలో ఉద్యోగంలోనే చేరింది. శైలేంద్రకి స్కాలర్‌షిప్ వస్తుందనే ఆశతో, డిమాన్‌స్ట్రేటర్‌గిరీ వుచ్చుకు విశ్వవిద్యాలయంలోనే పరిశోధనకు చేరాడు.

మంజుల ఉత్తరాలు తానురాను ప్రేమలేఖలు గానేగాక మరికొంచెం బరువుగా లోతుగా ఉంటూ వచ్చేయి. శైలేంద్ర కూడా ఈమధ్య బరువు గానే ఆలోచిస్తున్నాడు.

మంజుల వాల్తేరు రాకక్రితం రెండు ఉత్త రాలు రాసింది శైలేంద్రకి.

"నేను పెళ్ళిగురించి యింట్లో చెబుదా మనుకుంటున్నాను. మీరు ఉపేక్షిస్తున్నారని అనను గాని .... ఎందుకో భయంగా ఉంది. ఈ పెళ్ళి అనేది మగపిల్లలకంటే ఆడపిల్లలకి ఎక్కువ అవసరం అని తోస్తున్నది. దీంతో మరీ యిదిగా ఉంటోంది. అదీగాక మా యింట్లో నా చెవిని బడేట్లు అమ్మా నాన్నగారూ నాకు ఏవేవో పెళ్ళి సమ్మంధాల గురించి మాట్లాడుకోడం .... నాకు చంపవు కోతగా ఉంటున్నది" అన్నదే ఆ 'ప్రేమ లేఖల' సారాంశం.

రెండు ఉత్తరాలకీ శైలేంద్ర జవాబు


**లాభసాటి గృహ పరిశ్రమ**

బాలీబాలని ఆదాయంతో అప్పులవారి నిత్యదీవనలతో బాధలంబడనవసరంలేదు. పలురకములలో ప్లాస్టిక్ సెంప్లేట్లుతయారుచేయుట ప్రారంభించండి. ప్లాస్టిక్ అతురములు, ప్లేట్లు తయారుగా మావద్దలభించును. బహుకొద్ది పెట్టుబడితో, అతిసులభముగాచేయవచ్చు.

ఈరోజులలో ప్రతివారునూ అందమైన సెంప్లేట్లు చేయించుకొనవలయునని ముచ్చట పడుచున్నారు. కాబట్టి తీరికసమయంలో అర్ధరూపంసంపాదించి ఇంట్లో ఆడవారిచేతచేయించి మంచి ఆదాయం సంపాదించవచ్చు. అప్పుడే ఈ వ్యాపారం చాలామందికి కామధేనువు అయినది. మీరుకూడ వెంటనే మీఊరునందు ఇట్టి ఆదర్శజీవితం ఎందుకు ప్రారంభింపరు ?

ధరలపటీ, తయారుచేయు విధానము, మొదలగు వివరములకు నేడే వ్రాయండి :

ఆంధ్రా కాటేజి ఇండస్ట్రీస్

విద్యానగర్, హైదరాబాదు—7 ఆం. ప్ర.

జమ్మివారి లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



**నెలవారి మకాములు**

| స్థలము | తేదీ | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9నుండి 12 | అజంత హోటల్, ట్రంక్ రోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9 నుండి12 | తాజ్ మహల్ హోటల్, సరోజిని దేవి రోడ్. |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9 నుండి 12 | న్యూ తాజ్ మహల్ హోటల్, రెసిడెన్సీ రోడ్. |
| తెనాలి | 12 | ఉ॥ 9 నుండి 11 | కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| చీరాల | 13 | సా॥ 3 నుండి 5 | రాజ్ మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర |
| గుంటూరు | 14 | ఉ॥ 9 నుండి 12 | ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9నుండి 12 | ఆనంద ఫార్మసీ, మెయిన్ రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9నుండి 12 | ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీసు పేట. |
| కాకినాడ | 20 | ఉ॥ 9నుండి 11 | వి. ఎల్. మూర్తి & సన్ మార్కెట్ రోడ్. |
| మదనపల్లి | 28 | ఉ॥ 9 నుండి11 | బృందావన్ లాడ్జి. |
| చిత్తూరు | 30 | ఉ॥ 9 నుండి11 | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్. |
| తిరుపతి | 30 | సా॥ 3 నుండి 5 | డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్రా మంటపం వీధి. |

జమ్మి వెంకటరమణయ్య & సన్సు.

బ్రాంచి :

హిందీ వీధి, గాంధీనగర్ పోస్టు, విజయవాడ_3.

ఓరుగంటివారి వీధి, విజయనగరం.

# మీ అందానికి మంచిదారి



మీ జీవిత విజయాలకు అందం అవసరం ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనేద్రవముయొక్క అద్భుతసౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అర్ధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు అన్నిషాపులలో దొరకును

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

దుర్గా షాపెప



## తుషార్ వంటింట్లో వుంటే ఇంట్లో అంతా ఆరోగ్యమే

తన కుటుంబంలోనివారి ఆరోగ్యం వారు తినే ఆహారం పై ఎక్కువగా ఆధారపడుతుందని వివేకి అయిన ప్రతి తల్లికి తెలుసు. వంట చేయుటకు సరైనది తుషార్ - ఏ, డి, విటమినులతో ప్రశస్తి కెక్కిన వనస్పతి అని కూడా ఆమెకు తెలుసు.




తుషార్
విటమినులుగల వనస్పతి
ఏ, డి, విటమినులు కలవు
తుంగభద్ర ఇండస్ట్రీస్ లి., కర్నూలు

ASP/TI-9


పాతకథ

యిచ్చాడు. అందులో సమాధానాలకంటే ప్రశ్నలే అధికంగా ఉన్నాయి. మంజుల అందుకనే చదవు పెట్టేసి కాలేజీకి — వచ్చేసిందికూడాను.

అందులో శైలేంద్ర "నువ్వు .... నా యీ రిసెర్చియ్యి పి. ఎచ్ డి. తీసుకునేదాకా ఉండ రాదూ ? .... ఈలోగా పెళ్లి చేసుకుంటే నువ్వు ఉద్యోగం మానేయాలేమో ? నేను కూడా యీ రీసెర్చి మానేయాలి ! .... అదీగాక నీ చదువూ నిష్ప్రయోజనమవుతుంది ? .... మరోమాట మా యింట్లో ఇంతవరకూ నా పెళ్లిసంగతి యెత్తడంలేదు. ఏం చేయాలో చెప్పు !" యిలాగే ప్రశ్నలే రాస్తూ వచ్చాడు.

మంజుల అడావుడిగా వచ్చేసిందిగాని శైలేంద్రతో ఎలా చెప్పాలో, ఏమని చెప్పాలో బయటకు ఏమీ అనలేకపోయింది. ఈ దేశంలో మగాడికి ఉద్యోగం లేపోతే ఎంత అనాడీగా చూస్తారో .... ఆడపిల్లకి యీడు వచ్చేసిం తర్వాత పెళ్లి అవక పోతే .... ఎవరిచేతో ఒకరిచేత ఆ మూడుముళ్లూ వేయించుకునేవరకూ బహు చులకన చేస్తారు. మంజులకి సహజంగానే భయం కలిగింది.

ఇద్దరూ మౌనంగా సంద్రపుటొడ్డున కూర్చున్నారు. ఐతే ఈ కూర్చోడం వేరు. ఇది వరకు ఆ యిద్దరు, హాయిగా, కులాసాగా కబుర్లు చెప్పుకోడం వేరు. తనా ? గుంటూరులో! శైలేంద్ర? యిక్కడ .... అందుకనే దగ్గరికి వచ్చిన మంజుల తీరా వచ్చి ఏం మాటాడాలో ? ఎలా మాటాడాలో ? అన్నట్లు ఊరుకుంది.

కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. విరిగి పడుతున్నాయి. ఆ యువజంట ఎదను అందోళన ఉన్నది. ఇద్దరూ కెరటాల అంచులనే తదేకంగా చూస్తున్నారు.

ఆ ఇద్దరి మధ్య సాయంకాలం ఉంది. సామీప్యముంది. సంద్రముంది. అనురాగ మున్నది. ఇన్ని ఉండిన్నీ మనసుల్లో వెలితి .... భీతి .... ఆ యిద్దర్నీ చూసి నవ్వుతున్నట్లు సంద్రం కెరటాలు "గొల్లున" విరిగి పడుతున్నాయి.

ఎట్టకేలకు శైలేంద్ర మౌనాన్ని భగ్నపరి చాడు. "అది కాదు మంజులా !" అని ఊరు కున్నాడు మళ్లీ.

"మా యింట్లో మా నాన్నగారు నాకు కనీసం పాతికవేలో పదివేలో కట్నంతో, మాంచి ఆర్థిక స్థాయిగల కుటుంబంనుంచి ఓ సంపదగల చిన్నదాన్ని తెచ్చి కట్టబెడదా మనుకుంటున్నారు. నిజానికి నిన్ను దూరంగా ఉంచి నేను భ్రాంతింపగల్గ యిది ఎలా తప్పించుకోడమా అని ఆలోచిస్తున్నాను. ఈ రిసెర్చి చదువూ, యివి వంకలు .... నెపాలు" అని చెప్పాలనే ఆకాంక్ష .... తహతహ శైలేంద్రలో ఉన్నాయి గాని .... ఎలాగ ?

సముద్రం కెరటాలు చెలియలికట్టలు దాటుతాయేమో. అప్పుడు తనకి అంత సాహసం వస్తుందేమో నన్నట్లు అతగాడు కెరటాలనే చూస్తున్నాడు తదేకంగా.

మంజుల ఏం చెబుతుంది. చెప్పాల్సింది అది వరకే చెప్పింది. తనతండ్రికి జీతం తప్ప మరో

రాబడి లేదు .... తనకో చెల్లెలున్నది. దానికి పెళ్ళి చెయ్యాలి. తమ్ముడున్నాడు. వాడికి చదువు చెప్పించాలి. ఆడపిల్ల తనకే ఆనర్సు చెప్పించినవాడు ఆయన. మగపిల్లవాడు, కొడుకును కనీసం బియ్యే అయినా చదివించాలి. వాడింకా స్కూలుఫైనలు చదువుతూ ఫస్టుమార్కులు తెచ్చుకుంటున్నాడు. అదీ మంజుల వ్యథ.

మంజుల ఏదో అడుగుదామనుకున్నట్లు అతని కేసి తిరిగి అంతలో మనసు మార్చుకుని కెరటాల మీద చిక్కగా వాలే చీకట్లను చూడసాగింది.

"ఏమిటి? మంజులా? ఆలోచనా?" బలవంతంగా వేసినట్లుం దా ప్రశ్న.

"మన పెళ్ళయితే మీ రిసెర్చి ఎందుకు మానేయాలి? .... కావాలంటే నేను ఉద్యోగం మానేస్తాను అంతే కదా? మీ పి. ఎచ్‌డి వచ్చేవరకూ నేను గుంటూరులోనే ఉంటా సరేనా?" అన్నది మంజుల. ఆ పిల్ల బుగ్గలు ఆ మసకవెన్నెలలో కూడా కందిపోడం గమనించాడు శైలేంద్ర.

ఆమాటలు అతని గుండెల్లో నాటుకున్నాయి.

"అదికాదు .... అసలు నువ్వెందుకనే నాకు సాయంకూడాను. నువ్వు ఉద్యోగం మానేయాలేమోనని చూస్తున్నాను" పొడిగా నవ్వి అన్నాడు.

"అది సరే దేవరా!" చిలిపితనం సహజంగానే ఉంది మంజులకి "అసలు మొదట మీరు బ్రహ్మచర్యం వదలాలి కదా?" నవ్వాలనే విఫల ప్రయత్నం చేస్తూ అన్నది మంజుల.

శైలేంద్రకూడా అంతే. ఇదేం కథా? ఏమి మాయా? తమ ఇద్దరి జీవితాలకూ సంబంధించిన సమస్య. అందుకనే నవ్వడానికి సముద్రం తప్ప మరో సాక్షి లేదు అక్కడ. కెరటం నవ్వేసింది "గల్లు" న విరిగిపడి!

"పోనీ నాన్నగారితో చెప్పేస్తాను. మరో ఉద్యోగం చూసుకుంటాను ...." తెగించినట్లు స్వగతం మాట్లాడుకుంటున్నట్లు అన్నాడు శైలేంద్ర.

మంజుల ఉలిక్కిపడింది.

"ఏమిటి? రిసెర్చి మానుకుంటారా?"

"మరి మనకో ఇల్లూ .... కాపురం .... అన్నీ [illegible]కు నవ్వు ముష్టి. మాటవరసకి రూపాయల్లోనే వస్తాయా?" శైలేంద్ర అడిగేడు.

మంజుల కవగాపాన అయింది. అంటే శైలేంద్రకు తను ఉద్యోగం చేయడం ఇష్టంలేదు. అందులో దోషం ఏమిటి?

పరాయి యింటికి వెతుక్కుంటూ వెళ్ళిపోయే తను .... తల్లి నాదుకుందికీ తండ్రికి ఆర్థికంగా ఉద్యోగంచేసి తోడ్పడుందికీ యెలా కుదురుతుంది .... శైలేంద్ర తనవాడే గావచ్చునుగాని అతడు తనకు భర్త కాబోతున్నాడు కదా? అతని యిల్లు తనకు అత్తవారియిల్లు కాబోతున్నది. మంజుల అందుకనే ఏదో నిర్ణయానికి వచ్చినట్లు అన్నది.

"భేష్! వేరే కాపురం, యిల్లూ అన్నీ వద్దండి .... మా ఆయన రిసెర్చి అయ్యేదాకా నేను మా అత్తవారియింట ఉండగలను."

శైలేంద్రకి తన నెవరో కత్తులతో పొడిచినట్లయింది. మంజుల ఎంత నిర్మల మయింది? ఎంత మంచిది? ఎంత అమాయకురాలు? అన్నీ ఒదులుకుందికి సిద్ధమే పిల్ల తనకోసరం!

తనో? తండ్రి కెదురాడలేని రామచంద్రుడు!

"నాన్నగారూ! నేను మంజులను పెళ్ళాడాలి. ఐదు కాదు ఒక్క వెయ్యికూడా ఆపిల్ల తనతో ధనం తేలేదు .... కావాలంటే మేం ఇద్దరం ఉద్యోగం చేస్తాం. రెండేళ్ళల్లో మీకు ఆ సొమ్మును యిస్తాం .... మా చదువులకు మీరు ఎంతెంత ఖర్చుచేశారో అది తీరిపోతుంది" అని శైలేంద్ర చెప్పలేడు.

"ఇది అప్పురా వెధవా! ఋణంరా! అనుబంధంరా!" అని తండ్రి గద్దిస్తాడని తెలుసు శైలేంద్రకి. అందుకనే "నాన్నగారూ! నాకు పి. హెచ్. డి. అయ్యేవరకూ పెళ్ళి వద్దండి" అంటాడు బుద్ధిగా చేతులు కట్టుకుని.

అలా అన్నాడు కూడాను. అప్పుడు వాళ్ళ అమ్మ నవ్వి "బాగుందిరా! పెళ్ళయితే పెళ్ళాన్నెత్తుకుని ఊరేగుతావా? ఏమిటే? అది అత్తింటో, అయినవారింట్లోనో అందాకా ఉంటుంది" అన్నది.

సరిగ్గా మంజులలాగే అన్నది.

శైలేంద్రకు ఏమీ చేయడానికి ధైర్యంలేదు. జాప్యం చేస్తూ కాలాన్ని నెట్టుకుపోడం తప్ప.

ఎట్టకేలకు అన్నాడు.

"ఆహా .... మీ యింట్లో నీకు పెళ్ళి చేస్తున్నాం చేసేస్తాం అంటున్నారన్నమాట?" అని.

"లేదు..." వెటకారంగా అన్నది మంజుల. 'ఇంకా యీడు రాలేదు .... నాలుగురోజు లుండూ అంటున్నారు .... "మళ్ళీ సీరియస్‌గా చెప్పింది. "మా చెల్లాయికి మంచి సంబంధం కుదిరింది .... కాని నా కోసరం .... అదీ .... మీ కోసరం నే ...." ఆపిల్ల కనుకొలకుల నిండిన నీరు చీకట్లు వాలినందున శైలేంద్ర కంటబడలేదు.

"పోనీ, మీ చెల్లాయి పెళ్ళి చేసేస్తే ...."

"ఛీ! ఏంమాటలండీ అవి .... మా అమ్మ మాతులో పడుతుంది అటువంటి అప్రాచ్యపు మాటలు అంటేను ...."

శైలేంద్రకు దుఃఖమే వచ్చింది. జాట్లోనికి వేళ్ళు పోనిచ్చి రెండు క్షణా లూరుకుని. "సర్లే ... నేను నేను .... నీకు లెటర్ రాస్తాగా ఒక్క వారం రోజుల్లో" నన్నాడు.

మంజుల వెలవడిపోయింది. కన్నీరు తుడుచుకోను కూడా లేకపోయింది.

గభుక్కున తన కుడిచెయ్యి అతగాడి పాదం మీద ఉంచి "నన్ను క్షమించండి. మరి మిమ్మల్ని వేధించను" అన్నది.


నెర్విటోల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకునూ రామ బాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ. సీసా 5-75, పోస్టేజి 1-75.
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2.

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్లు పాకుకుపోయి పాదము నేలపై పెట్టలేక రాళ్లు తగిలిన ట్రుళ్ళిపడువారు పైపూతగా వాడిన వ్రేళ్ళతో సహా మాయంచేయగల పాదరక్షిణి. వెల పోస్టు ఖర్చుతో 4-4-0.
కోక్కోకము వివిధ-చిత్రపటములతో కలదు. వెల పోస్టు ఖర్చులతో సహా రు. 2-4-0.
వాణి బుక్ డిపో
3, మలయపెరుమాళ్ వీధి,
పో. బా. నెం. 239 (P) మద్రాసు-1.


RATNAM'S N-OIL
(పైపూతకుమాత్రమే)
అంగనరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక్‌పేటబిల్డింగ్స్, అజంపూరారూట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం
తూ|| గో|| జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు
శాస్త్రీయ- ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.

PAKCO ప్లాక్టో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—ప్రత్యేక లక్షణములు :—


* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్ ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : LAMP **K. S. SHIVJI & CO.** (Estd. 1903)
Phone : 22017 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

**రెక్స్ జెల్లీ**



**కంటికింపైనది.. మంచిరుచియైనది.. చాలామంచిది!**

ఇదిగో పళ్లరుచిగల ఫలహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్స్ జెల్లీ క్రిస్టల్సును వేడి నీటిలో కరిగించండి. తరువాత 1. పైంటు (20 ఔన్సులు) అగుటకు కావలసినంత చన్నీళ్లు కలపండి. దానిని ఒక అచ్చులోపోసి జెల్లీ గట్టిపడువరకూ మంచు గడ్డ మీద వుంచండి.
అది సులువుగా జీర్ణమయ్యే పుష్టికరమైన ప్రతి యుగు ఇంటి ఫలహారము, కోలుకుంటున్న రోగులకు కూడా దివ్యమైనది.
రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రీ.




కార్న్ ప్రాడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
దక్షిణ భారతదేశంలో ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్

# పాత కథ

శైలేంద్రకి తన ఉనికి చెరిగిపోయినట్లయింది. అంతలో సముద్రమంతా తన ఎదుట దూకి నట్లయింది.

"ఛీ! అవేం మాటలు? నన్ను క్షమించు. నాన్న గారి దగ్గర కెళ్తాను" అన్నాను గుండెల్లో పొడుచు కున్నాడు. తానే ఒక నిశ్చయానికి వచ్చినట్లు శైలేంద్ర వెంటనే లేచాడు.

'గభాలున నవ్వేసింది మంజుల. భలేవారే! నన్ను ముందు గుంటూరు రైలెక్కించి అనక తలుపుపెట్టి పొండి" అన్నది.

చెయ్యి అందిచ్చాడు శైలేంద్ర. అందుకుని లేచింది మంజుల.

## 3

మర్నాడు కాంచనను రైలుకు దిగబెట్టాడు శైలేంద్ర. వేరే రైళ్లో వచ్చారు ఒకప్పుడు. ఒకేరైళ్లో ఎక్కాలని యిద్దరికీ అకాంక్ష యిప్పుడు.

"మీరూ రాండి" మంజుల పంటపిల్చి కాదు. అలా అడిగింది అంతే.

"వస్తా... మా నాన్నగారి దగ్గరికి వెళ్ళి .... అసలు ఆయనే రమ్మని రాశారులే" శైలేంద్ర బరువుగా అన్నాడు.

"ఏమో! మీ దయ .... నీట ముంచినా, పాల ముంచినా ...." వ్యంగ్యం నిగ్గా మిళాయించింది మంజుల.

ఆమెకి పూర్తిగా అతగాడిమీద విశ్వాసం ఉంది. అందుకనే గార్డు విజిల్ విని "ఇక వెళ్ళనా? రైలు వెళ్ళిపోతానంటోంది?" అన్నది నిశ్చింతంగా చెయ్యి కొంచెం కొంచెం వూపుతూ. లేని దల్లా శైలేంద్రకే విశ్వాసం. అదిన్నీ తన మీద తనకే లేదు విశ్వాసం అతనికి.

తల్లిమీద భరోసాగాని తండ్రిదగ్గర నిజం చెప్పగల ధైర్యంగాని రాలేదు శైలేంద్రకి! అసలా పాఠాలు, బళ్లో రాలేదు.

ఇక జీవితంలో మాటా? .... ఏది యిప్పుడేగా అడుగుపెడుతున్నాడు జీవితంలో ....

వదల్లేక వదల్లేక ఆపిల్లచెయ్యి వదిలేశాడు. "నువ్వక్కడా .... నే నిక్కడా? ఇంకెన్నాళ్లో వద్దు" అన్నాడు అప్రయత్నంగా.

"ఎవరేనా వినగలరు" అని మంజుల నవ్విన మాటలు రైలు మోసుకుపోయింది. శైలేంద్ర కూడా వినలేదు.

బోలెడు సాహసంగా, ధైర్యంగా వెళ్లిపోతున్న రైలుకేసి చూస్తూ నిలబడ్డాడు శైలేంద్ర. రైలు దూరంగా దూరంగా వెళ్లి మలుపుతిరిగి పోయింది. ★